# సంఖ్యా కాండము 22వ అధ్యాయము

## బాలాకు బిలామును పిలుచుటకు వర్తమానము బిలాము నిరాకరణ

1 తరువాత ఇశ్రాయేలీయులు సాగి యెరికోకు ఎదురుగా యొర్దాను తీరముననున్న మోయాబు మైదానములలో దిగిరి. 2 సిప్పోరు కుమారుడైన బాలాకు ఇశ్రాయేలీయులు అమోరీయులకు చేసినదంతయు చూచెను. 3 జనము విస్తారముగా నున్నందున మోయాబీయులు వారిని చూచి మిక్కిలి భయపడిరి; మోయాబీయులు ఇశ్రాయేలీయులకు జంకిరి. 4 మోయాబీయులు మిద్యాను పెద్దలతో – ఎద్దు బీటి పచ్చికను నాకివేయునట్లు ఈ జనసమూహము మన చుట్టు ఉన్నది యావత్తును ఇప్పుడు నాకివేయుననిరి. ఆ కాలమందు సిప్పోరు కుమారుడైన బాలాకు మోయాబీయులకు రాజు. 5 కాబట్టి అతడు బెయోరు కుమారుడైన బిలామును పిలుచుటకు అతని జనుల దేశ మందలి నదియొద్దనున్న పెతోరుకు దూతలచేత ఈ వర్తమానము పంపెను – చిత్తగించుము; ఒక జనము ఐగుప్తులోనుండి వచ్చెను; ఇదిగోవారు భూతలమును కప్పి నా యెదుట దిగియున్నారు. 6 కాబట్టి నీవు దయచేసి వచ్చి నా నిమిత్తము ఈ జనమును శపించుము; వారు నాకంటె బలవంతులు; వారిని హతము చేయుటకు నేను బలమొందుదునేమో; అప్పుడు నేను ఈ దేశములో నుండి వారిని తోలివే యుదును; ఏలయనగా నీవు దీవించువాడు దీవింపబడుననియు శపించువాడు శపించబడుననియు నేనెరుగుదును. 7 కాబట్టి మోయాబు పెద్దలును మిద్యాను పెద్దలును సోదె సొమ్మును చేత పట్టుకొని బిలాము నొద్దకు వచ్చి బాలాకు మాటలను అతనితో చెప్పగా 8 అతడు వారితో – యీ రాత్రి ఇక్కడనే ఉండుడి; యెహోవా నాకు సెలవిచ్చిన మాటలను నేను తిరిగి వచ్చి మీతో చెప్పెదననెను. అప్పుడు మోయాబు అధికారులు బిలామునొద్ద బసచేసిరి. 9 దేవుడు బిలామునొద్దకు వచ్చి – నీ యొద్దనున్న యీ మనుష్యులు ఎవరని అడుగగా 10 బిలాము దేవునితో యిట్లనెను – సిప్పోరు కుమారుడైన బాలాకను మోయాబు రాజు 11 – చిత్తగించుము; ఒక జనము ఐగుప్తు నుండి బయలుదేరి వచ్చెను; వారు భూతలమును కప్పుచున్నారు; నీవు ఇప్పుడేవచ్చి నా నిమిత్తము వారిని శపింపుము; నేను వారితో యుద్ధముచేసి వారిని తోలివేయుదునేమో అని వీరిచేత నాకు వర్తమానము పంపెను. 12 అందుకు దేవుడు – నీవు వారితో వెళ్లకూడదు, ఆ ప్రజలను శపింపకూడదు, వారు ఆశీర్వదింపబడినవారు అని బిలాముతో చెప్పెను. 13 కాబట్టి బిలాము ఉదయమున లేచి బాలాకు అధికారులతో – మీరు మీ స్వదేశమునకు వెళ్లుడి, మీతోకూడ వచ్చుటకు యెహోవా నాకు సెలవియ్యనని చెప్పుచున్నాడనగా 14 మోయాబు అధికారులు లేచి బాలాకు నొద్దకు వెళ్లి – బిలాము మాతో కూడ రానొల్లడాయెననిరి.

**Numbers 22** : ***Balak's fear of Israel, He sends for Balaam.*** 22:1 And the children of Israel set forward, and pitched in the plains of Moab on this side Jordan *by* Jericho. 22:2 And Balak the son of Zippor saw all that Israel had done to the Amorites. 22:3 And Moab was sore afraid of the people, because they *were* many: and Moab was distressed because of the children of Israel. 22:4 And Moab said unto the elders of Midian, Now shall this company lick up all *that are* round about us, as the ox licketh up the grass of the field. And Balak the son of Zippor *was* king of the Moabites at that time. 22:5 He sent messengers therefore unto Balaam the son of Beor to Pethor, which *is* by the river of the land of the children of his people, to call him, saying, Behold, there is a people come out from Egypt: behold, they cover the face of the earth, and they abide over against me: 22:6 Come now therefore, I pray thee, curse me this people; for they *are* too mighty for me: peradventure I shall prevail, *that* we may smite them, and *that* I may drive them out of the land: for I wot that he whom thou blessest *is* blessed, and he whom thou cursest is cursed. 22:7 And the elders of Moab and the elders of Midian departed with the rewards of divination in their hand; and they came unto Balaam, and spake unto him the words of Balak. 22:8 And he said unto them, Lodge here this night, and I will bring you word again, as the LORD shall speak unto me: and the princes of Moab abode with Balaam. 22:9 And God came unto Balaam, and said, What men *are* these with thee? 22:10 And Balaam said unto God, Balak the son of Zippor, king of Moab, hath sent unto me, *saying,* 22:11 Behold, *there is* a people come out of Egypt, which covereth the face of the earth: come now, curse me them; peradventure I shall be able to overcome them, and drive them out. 22:12 And God said unto Balaam, Thou shalt not go with them; thou shalt not curse the people: for they *are* blessed. 22:13 And Balaam rose up in the morning, and said unto the princes of Balak, Get you into your land: for the LORD refuseth to give me leave to go with you. 22:14 And the princes of Moab rose up, and they went unto Balak, and said, Balaam refuseth to come with us.

## బిలాము అంగీకారము

15 అయినను బాలాకు వారికంటె బహు ఘనతవహించిన మరి యెక్కువమంది అధికారులను మరల పంపెను. 16 వారు బిలామునొద్దకు వచ్చి అతనితో – నీవు దయచేసి నా యొద్దకు వచ్చుటకు ఏమియు అడ్డము చెప్పకుము. 17 నేను నీకు బహు ఘనత కలుగుజేసెదను; నీవు నాతో ఏమి చెప్పుదువో అది చేసెదను గనుక నీవు దయచేసి వచ్చి, నా నిమిత్తము ఈ జనమును శపించుమని సిప్పోరు కుమారుడైన బాలాకు చెప్పెననిరి. 18 అందుకు బిలాము – బాలాకు తన యింటెడు వెండి బంగారములను నాకిచ్చినను కొద్ది పనినైనను గొప్పపనినైనను చేయునట్లు నేను నా దేవుడైన యెహోవా నోటిమాట మీరలేను. 19 కాబట్టి మీరు దయచేసి యీ రాత్రి ఇక్కడ నుండుడి; యెహోవా నాతో నికనేమి చెప్పునో నేను తెలిసికొందునని బాలాకు సేవకులకు ఉత్తరమిచ్చెను. 20 ఆ రాత్రి దేవుడు

బిలామునొద్దకు వచ్చి – ఆ మనుష్యులు నిన్ను పిలువవచ్చిన యెడల నీవు లేచి వారితో వెళ్లుము; అయితే నేను నీతో చెప్పిన మాట చొప్పుననే నీవు చేయవలెనని అతనికి సెలవిచ్చెను.

***Balaam goes to Balak.*** 22:15 And Balak sent yet again princes, more, and more honourable than they. 22:16 And they came to Balaam, and said to him, Thus saith Balak the son of Zippor, Let nothing, I pray thee, hinder thee from coming unto me: 22:17 For I will promote thee unto very great honour, and I will do whatsoever thou sayest unto me: come therefore, I pray thee, curse me this people. 22:18 And Balaam answered and said unto the servants of Balak, If Balak would give me his house full of silver and gold, I cannot go beyond the word of the LORD my God, to do less or more. 22:19 Now therefore, I pray you, tarry ye also here this night, that I may know what the LORD will say unto me more. 22:20 And God came unto Balaam at night, and said unto him, If the men come to call thee, rise up, *and* go with them; but yet the word which I shall say unto thee, that shalt thou do. 22:21 And Balaam rose up in the morning, and saddled his ass, and went with the princes of Moab.

## బిలాము గాడిద

21 ఉదయమున బిలాము లేచి తన గాడిదకు గంత కట్టి మోయాబు అధికారులతో కూడ వెళ్లెను. 22 అతడు వెళ్లుచుండగా
దేవుని కోపము రగులుకొనెను; యెహోవా దూత అతనికి విరోధియై త్రోవలో నిలిచెను. అతడు తన గాడిదనెక్కి పోవుచుండగా అతని
పనివారు ఇద్దరు అతనితోకూడ నుండిరి. 23 యెహోవా దూత ఖడ్గము దూసి చేతపట్టుకొని త్రోవలో నిలిచియుండుట ఆ గాడిద
చూచెను గనుక అది త్రోవను విడిచి పొలములోనికి పోయెను. బిలాము గాడిదను దారికి మలుపవలెనని దాని కొట్టగా 24 యెహోవా
దూత యిరుప్రక్కలను గోడలుగల ద్రాక్షతోటల సందులో నిలిచెను. 25 గాడిద యెహోవా దూతను చూచి గోడమీద పడి బిలాము
కాలువ గోడకు అదిమెను గనుక అతడు దాని మరల కొట్టెను. 26 యెహోవా దూతముందు వెళ్లుచు కుడికైనను ఎడమకైనను తిరుగు
టకు దారిలేని యిరుకుచోటను నిలువగా 27 గాడిద యెహోవా దూతను చూచి బిలాముతో కూడ క్రింద కూలబడెను గనుక బిలాము
కోపముమండి తన చేతికఱ్ఱతో గాడిదను కొట్టెను. 28 అప్పుడు యెహోవా ఆ గాడిదకు వాక్కునిచ్చెను గనుక అది – నీవు నన్ను
ముమ్మారు కొట్టితివి; నేను నిన్నేమి చేసితినని బిలాముతో అనగా 29 బిలాము – నీవు నామీద తిరుగబడితివి; నాచేత ఖడ్గమున్న
యెడల నిన్ను చంపియుందునని గాడిదతో అనెను. 30 అందుకు గాడిద – నేను నీదాననైనది మొదలుకొని నేటివరకు నీవు ఎక్కుచు
వచ్చిన నీ గాడిదను కానా? నేనెప్పుడైన నీకిట్లు చేయుటకద్దా? అని బిలాముతో అనగా అతడు – లేదనెను. 31 అంతలో యెహోవా
బిలాము కన్నులు తెరచెను గనుక, దూసిన ఖడ్గము చేతపట్టుకొని త్రోవలో నిలిచియున్న యెహోవా దూతను అతడు చూచి తలవంచి
సాష్టాంగ నమస్కారము చేయగా 32 యెహోవా దూత – యీ ముమ్మారు నీ గాడిదను నీవేల కొట్టితివి? ఇదిగో నా యెదుట నీ నడత
విపరీతమైనది గనుక నేను నీకు విరోధినై బయలుదేరి వచ్చితిని. 33 ఆ గాడిద నన్ను చూచి యీ ముమ్మారు నా యెదుటనుండి
తొలిగెను; అది నా యెదుట నుండి తొలగని యెడల నిశ్చయముగా నేనప్పుడే నిన్ను చంపి దాని ప్రాణమును రక్షించియుందునని
అతనితో చెప్పెను. 34 అందుకు బిలాము – నేను పాపము చేసితిని; నీవు నాకు ఎదురుగా త్రోవలో నిలుచుట నాకు తెలిసినది కాదు.
కాబట్టి యీ పని నీ దృష్టికి చెడ్డదైతే నేను వెనుకకు వెళ్లెదనని యెహోవా దూతతో చెప్పగా 35 యెహోవా దూత – నీవు ఆ మనుష్యులతో
కూడ వెళ్లుము. అయితే నేను నీతో చెప్పు మాటయేకాని మరేమియు పలుకకూడదని బిలాముతో చెప్పెను. అప్పుడు బిలాము బాలాకు
అధికారులతోకూడ వెళ్లెను.

***The opposition to Balaam by the way.*** 22:22 And God's anger was kindled because he went: and the angel of the LORD stood in the way for an adversary against him. Now he was riding upon his ass, and his two servants *were* with him. 22:23 And the ass saw the angel of the LORD standing in the way, and his sword drawn in his hand: and the ass turned aside out of the way, and went into the field: and Balaam smote the ass, to turn her into the way. 22:24 But the angel of the LORD stood in a path of the vineyards, a wall *being* on this side, and a wall on that side. 22:25 And when the ass saw the angel of the LORD, she thrust herself unto the wall, and crushed Balaam's foot against the wall: and he smote her again. 22:26 And the angel of the LORD went further, and stood in a narrow place, where *was* no way to turn either to the right hand or to the left. 22:27 And when the ass saw the angel of the LORD, she fell down under Balaam: and Balaam's anger was kindled, and he smote the ass with a staff. 22:28 And the LORD opened the mouth of the ass, and she said unto Balaam, What have I done unto thee, that thou hast smitten me these three times? 22:29 And Balaam said unto the ass, Because thou hast mocked me: I would there were a sword in mine hand, for now would I kill thee. 22:30 And the ass said unto Balaam, *Am* not I thine ass, upon which thou hast ridden ever since *I was* thine unto this day? was I ever wont to do so unto thee? And he said, Nay. 22:31 Then the LORD opened the eyes of Balaam, and he saw the angel of the LORD standing in the way, and his sword drawn in his hand: and he bowed down his head, and fell flat on his face. 22:32 And the angel of the LORD said unto him, Wherefore hast thou smitten thine ass these three times? behold, I went out to withstand thee, because *thy* way is perverse before me: 22:33 And the ass saw me, and turned from me these three times: unless she had turned from me, surely now also I had slain thee, and saved her alive. 22:34 And Balaam said unto the angel of the LORD, I have sinned; for I knew not that thou stoodest in the way against me: now therefore, if it

displease thee, I will get me back again. 22:35 And the angel of the LORD said unto Balaam, Go with the men: but only the word that I shall speak unto thee, that thou shalt speak. So Balaam went with the princes of Balak.

## బిలాము బాలాకుల కలయిక

36 బిలాము వచ్చెనని బాలాకు విని, ఆ పొలిమేరల చివరనున్న అర్నోను తీరమునందలి మోయాబు పట్టణము వరకు అతనిని
ఎదుర్కొన బయలువెళ్లగా
37 బాలాకు బిలాముతో నిన్ను పిలుచుటకు నేను నీయొద్దకు దూతలను పంపియుంటిని గదా. నా యొద్దకు
నీవేల రాకపోతివి? నిన్ను ఘనపరచ సమర్థుడను కానా? అనెను.
38 అందుకు బిలాము – ఇదిగో నీయొద్దకు వచ్చితిని; అయిన నేమి?
ఏదైనను చెప్పుటకు నాకు శక్తి కలదా? దేవుడు నా నోట పలికించు మాటయే పలికెదనని బాలాకుతో చెప్పెను.
39 అప్పుడు బిలాము
బాలాకుతోకూడ వెళ్లెను. వారు కిర్యత్ హుచ్చోతుకు వచ్చినప్పుడు
40 బాలాకు ఎడ్లను గొఱ్ఱెలను బలిగా అర్పించి, కొంతభాగము
బిలామునకు అతనియొద్దనున్న అధికారులకును పంపెను.
41 మరునాడు బాలాకు బిలామును తోడు కొనిపోయి, బయలుయొక్క
ఉన్నత స్థలములమీదనుండి జనులను చివరవరకు చూడవలెనని అతనిని అచ్చోట ఎక్కించెను.

***Balaam and Balak meet.*** 22:36 And when Balak heard that Balaam was come, he went out to meet him unto a city of Moab, which *is* in the border of Arnon, which *is* in the utmost coast. 22:37 And Balak said unto Balaam, Did I not earnestly send unto thee to call thee? wherefore camest thou not unto me? am I not able indeed to promote thee to honour? 22:38 And Balaam said unto Balak, Lo, I am come unto thee: have I now any power at all to say any thing? the word that God putteth in my mouth, that shall I speak. 22:39 And Balaam went with Balak, and they came unto Kirjath-huzoth. 22:40 And Balak offered oxen and sheep, and sent to Balaam, and to the princes that *were* with him. 22:41 And it came to pass on the morrow, that Balak took Balaam, and brought him up into the high places of Baal, that thence he might see the utmost *part* of the people.